ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 93 | పేజీలు: 6 | వెల: రూ.3/- | గురువారం 16 జులై 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు సీఎం శంకుస్థాపన

**ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్‌కు రేవంత్ శంకుస్థాపన**

**2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న సీఎం**

**ఫ్యూచర్ సిటీలో ఫార్చ్యూన్-500 కంపెనీలకు ఆహ్వానం**

**మెట్రో విస్తరణ, ఈవీ బస్సులు, మూసీ ప్రక్షాళనకు ప్రాధాన్యం**

**భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందించాలని ఆదేశం**




**హైదరాబాద్, జులై 15 (ప్రభాత ఉదయం):**

ఫ్యూచర్ సిటీని ప్రపంచంలోనే అత్యాధునిక నగరంగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అమెజాన్ డేటా సెంటర్ ఏర్పాటు ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని, దీనివల్ల మరిన్ని పెట్టుబడులు, అంతర్జాతీయ పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చే అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన సందర్భంగా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫ్యూచర్ సిటీలో ఫార్చ్యూన్-500 కంపెనీలను ఆహ్వానిస్తున్నామని రేవంత్ తెలిపారు. గతేడాది నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌కు 108 దేశాల నుంచి పరిశ్రమలు పాల్గొన్నాయని గుర్తు చేశారు. 2034 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమన్నారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దతామని పేర్కొన్నారు. 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యంలో తెలంగాణ వాటా 10 శాతం ఉండేలా కృషి చేస్తామని అన్నారు. ఈ లక్ష్యాల సాధనకు భారీ పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు అవసరమని, అందుకే 'తెలంగాణ రైజింగ్' విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కోసం మంత్రులు, అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు నగరంలోని పరిశ్రమలను దశలవారీగా తరలిస్తామని, మెట్రో విస్తరణ చేపడతామని సీఎం వెల్లడించారు. డీజిల్ తో నడిచే ఆర్టీసీ బస్సులను నగరం వెలుపలికి తరలించి, వాటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నగరంలో ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి జీరో ట్యాక్స్ విధించే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

మూసీ నదిని పూర్తిగా ప్రక్షాళన చేసి కాలుష్య రహితంగా మారుస్తామని, మెట్రో విస్తరణ, మూసీ పునరుద్ధరణ, పరిశ్రమల తరలింపుతో కూడిన ప్రాంతాన్ని 'కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)'గా అభివృద్ధి చేస్తామని వివరించారు. ఈ ప్రాంతాన్ని భవిష్యత్తులో సేవల రంగానికి అనుగుణంగా ..మిగతా 2లో




## మహబూబ్‌నగర్‌లో అమర రాజా తయారీ యూనిట్‌ను ప్రారంభించిన రేవంత్

**పరిశ్రమల్లో స్థానికులకే అత్యధిక ఉద్యోగాలు ఇవ్వాలని సూచన**

**పాలమూరును ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతామని హామీ**

**మహబూబ్‌నగర్,జూలై15 (ప్రభాత ఉదయం):**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి త్వరలోనే శుభవార్త వింటారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో 'అమర రాజా గ్రూప్' నెలకొల్పిన తయారీ యూనిట్‌ను ప్రారంభించిన సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ ప్రాజెక్టు ద్వారా 90 టీఎంసీల నీటిని వినియోగించుకునేలా కేంద్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఒప్పించి, అవసరమైన అనుమతులు సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని ప్రకటించారు. అదేవిధంగా, డిండి ప్రాజెక్టుకు 30 టీఎంసీల నీటి కేటాయింపులపై కూడా చర్చలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. కృష్ణా బేసిన్ పరిధిలోని దిండి, పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి తదితర ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను సస్యశ్యామలం చేసే బాధ్యతను తాను స్వీకరిస్తానని సీఎం హామీ ఇచ్చారు. అత్యంత వెనుకబడిన ..మిగతా 2లో



## కేంద్రమంత్రి కుమారస్వామితో కేటీఆర్ భేటీ..

**ఆదిలాబాద్ సీసీఐ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై కేంద్రమంత్రితో కేటీఆర్ భేటీ**

**కేంద్ర, రాష్ట్రాలు చెరో రూ.250 కోట్లు ఇస్తే ప్లాంట్ ప్రారంభించవచ్చని ప్రతిపాదన**

**ప్లాంట్ తెరిస్తే 6,000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తుందని వివరణ**

**కేటీఆర్ వినతిపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి కుమారస్వామి**

**న్యూఢిల్లీ, జులై 15 (ప్రభాత ఉదయం):**

తెలంగాణలోని ఆదిలాబాద్‌లో గత కొన్నేళ్లుగా మూతపడి ఉన్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కర్మాగారాన్ని తక్షణమే పునరుద్ధరించాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో సమావేశమైన ఆయన, ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. కేటీఆర్‌తో పాటు సీసీఐ సాధన సమితి ప్రతినిధులు, రైతులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జోగు రామన్న, ఎంపీ వద్దిరాజు ..మిగతా 2లో

# ప్రభుత్వ పాఠశాలల్లోనే భవిష్యత్

## ఇక్కడ చదివితేనే మెరుగైన భవిష్యత్

**స్కూళ్లను నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం... సిఎం కావచ్చనడానికి నేనే ఉదాహరణ**

**కొత్తకోటలో బాలికల హైస్కూల్ భవనాలకు ప్రారంభం**

**క్రీడల్లో అయినా రాణించాలని సిఎం రేవంత్ హితవు**



**మహబూబ్‌నగర్,జూలై15 (ప్రభాత ఉదయం):**

గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు చేరలేదని.. ఎక్కువ మంది ప్రైవేటుకు వెళ్లారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేకంగా దృష్టి సారించామని రేవంత్ చెప్పారు. వనపర్తి జిల్లా కొత్తకోటలో బాలికల హైస్కూల్ భవనాలను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఒక్కో విద్యార్థినిపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ. 1.08లక్షలు ఖర్చు చేస్తోంది. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలి. చదువుల్లో రాణించకపోతే క్రీడల్లో రాణించాలి. క్రీడాకారులు మహ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలోని మాణిక్యాలను వెలికితీయాలి. విద్యార్థులు మైదానాల్లోనూ పోటీపడాలి. మీ భవిష్యత్తుకు నాదీ హామీ. క్రీడల్లో రాణించేవారిని ఉన్నతస్థాయిలో నిలిపే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ ప్రాంతంతో నాకు ..మిగతా 2లో

## తెలంగాణలో సర్ నమోదు ప్రక్రియ

**గడువును ఆగస్టు 3 వరకు పొడిగించిన ఎన్నికల సంఘం**



**హైదరాబాద్,జూలై15 (ప్రభాత ఉదయం):**

తెలంగాణలో సర్ నమోదు ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ఆగస్టు 3 వరకు పొడిగించింది. సెప్టెంబర్ 9 వరకు అభ్యంతరాల స్వీకరణ, అక్టోబర్ 12న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని ప్రకటించింది. ఈనెల ..మిగతా 2లో

## షాబాద్ ఘటనలో బెయిల్ రావడం పోలీసుల వైఫల్యం

**సిఎం రేవంత్‌కు పవన్ కళ్యాణ్ లేఖ**

**సమర్థవంతంగా పోక్సో చట్టం అమలు**

**పోక్సో కేసుల్లో కఠినంగా వ్యవహరిస్తే మంచిది**



2లో..



## ఇరాన్ సైనిక స్థావరాలపై మిస్సైళ్లతో విరుచుకుపడుతున్న అమెరికా


2లో..

# ప్రజలకు మెరుగైన, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది: ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

**బుద్వేల్, జూలై 15 (ప్రభాత ఉదయం) :**

రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు మెరుగైన, నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నూతనంగా కాలనీలో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ, పార్కుల సుందరీకరణ పనుల పురోగతిని ఆయన అధికారులతో కలిసి ప్రకాష్ గౌడ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌ను, ప్రతి కాలనీని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా ప్రథమ లక్ష్యమన్నారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, సంబంధిత కాంట్రాక్టర్లను సూచించారు. కొనసాగుతున్న అభివృద్ధి పనులతో హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని నిధులు మంజూ చేయిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధనంజయ, సరికొండ వెంకటేష్, ప్రేమ్ గౌడ్, కాశి గారి యాదగిరి, సోమ శ్రీనివాస్ గుప్తా, లక్ష్మారెడ్డి, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.


లక్ష్మిగూడ హౌసింగ్ బోర్డు కాలనీ లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పర్యటన


తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ పీవీ శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా బుధవారం ఆయనను కలిసి కేక్ కట్ చేయించి సన్మానించిన రాజేంద్రనగర్ వాస్తవ్యులు, సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ దేశాల భూపాల్. చిత్రంలో శంషాబాద్ మండలం తొండుపల్లి కి చెందిన కాంగ్రెస్ నాయకులు రాచమల్ల సురేందర్, సీనియర్ పాత్రికేయులు అప్పారెడ్డిగూడెం భీమయ్య లు.

- బుద్వేల్, ప్రభాత ఉదయం.

## చైతన్యవిల్లాస్ కాలనీలో ఎస్ఐఆర్ కు విశేష స్పందన:

**గడువులోగా ఎస్ఐఆర్ ఫామ్స్ అందజేయాలి:**

**బిజెపి మహిళా మోర్చా నాయకురాలు మేకల వనితారెడ్డి**

**రాజేంద్రనగర్,జూలై15(ప్రభాత ఉదయం)**



ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువులోగా ప్రతి ఓటరు తమ ఎన్యూమరేషన్ ఫారం తప్పనిసరిగా నింపి సంబంధిత బీఎల్వో లేదా బీఎల్ఏలకు అందజేయాలని బిజెపి మహిళా మోర్చా నాయకురాలు మేకల వనితారెడ్డి సూచించారు. అత్తాపూర్ సర్కిల్ హైదర్ గూడ డివిజన్ లో గల చైతన్యవిల్లాస్ కాలనీలో ఎస్ఐఆర్ కు బుధవారం విశేష స్పందన లభించింది. బిజెపి మహిళా మోర్చా నాయకురాలు మేకల వనితారెడ్డి,బిఎల్ఓ రాజు కాలనీకి చెందిన మహేష్,లు ఓటర్ల నుండి ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ పత్రాలు అందజేసి స్వీకరించారు. ఓటర్లు ఎవరైనా ఎస్ఐఆర్ పత్రాలను స్వీకరించకుంటే వెంటనే సంబంధిత బిఎల్ఓ నుండి తీసుకొని పూర్తిచేసి సమర్పించాలని మేకల వనితారెడ్డి కోరారు. బూత్ నంబర్ 212,213,214 పరిధిలోని ఓటర్లు ఎస్ఐఆర్ పై సందేహాలు ఉంటే బిఎల్ఓ నుండి తెలుసుకోవచ్చని ఆమెసూచించారు. ఎస్ఐఆర్ ఫామ్స్ గడువులోగా అందజేయాలని, ఇప్పటి వరకు ఫామ్స్ నింపని అర్హులైన ఓటర్లు ఎవరైనా ఉంటే వారు కూడా వెంటనే ఫామ్స్ సమర్పించాలని కోరారు. ప్రతి అర్హత కుటుంబం ఎస్ఐఆర్ గణనలో తప్పనిసరిగా భాగస్వాములు కావాలని,సరైన వివరాలతో గణన ఫారాలను పూర్తి చేసి సంబంధిత అధికారులకు సమర్పించాలని ప్రజలకు సూచించారు.

## వానలు పడాలే

దండిగా వానలు పడాలే
ధరణి మురవాలే
వానలు పడాలే
వాగు వంకలు నిండాలే!!

పచ్చని పైరు పంటలు పండాలే
చెరువులు నిండాలే
చేపలు దండిగా ఉండాలే
బావులు నిండాలే
బాగా పంటలు పండాలే!!
కర్షకుని కష్టాలు తీరాలే
కర్షకుడు కడుపు నిండా తినాలే
ధరణిలో దండిగా పంటలు పండాలే
అవనిలో అందరూ మురవాలే!!
పల్లెలు పచ్చగా ఉండాలే
పశువుల గాసం దొరకాలే
బాగా వానలు పడాలే
బంగారు పంటలు పండాలి
వానతో వ్యవసాయం ముందుకు సాగాలి
ధరణిలో జనమంతా సంతోషంగా
ఉండాలే !!

దేవులపల్లి రమేశ్ (కవి, రచయిత )
కలం : వామిక శ్రీ వర్న
నంగునూర్, సిద్దిపేట జిల్లా
9963701294.



## మల్దకల్ మండలంలో పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ సురేష్

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 15 ( ప్రభాత ఉదయం)**



మల్దకల్ మండల విద్యాధికారి జి. సురేష్ బుధవారం మల్దకల్ మండలంలోని మల్లెందొడ్డి, చిప్పదొడ్డి, విఠలాపురం, నాగర్ దొడ్డి గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మల్లెందొడ్డి ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్యాస్ స్టవ్‌పై మధ్యాహ్న భోజన వంట కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరిశీలించారు. చిప్పదొడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల బోధనా విధానాలను పరిశీలించి, విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని సూచించారు. విఠలాపురంలో గ్రామ సర్పంచ్‌తో కలిసి పాఠశాల వంట షెడ్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. నాగర్ దొడ్డి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత, మెనూ అమలు, పరిశుభ్రతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన విద్య, పరిశుభ్రమైన వాతావరణం మరియు పౌష్టికాహారం అందించాలని ఉపాధ్యాయులను, సిబ్బందిని ఆదేశించారు.

## సర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 15(ప్రభాత ఉదయం):**



'సర్' ప్రక్రియను వేగవంతం చేయాలని గద్వాల్ డీటీ అజిత్ కుమార్ సూచించారు. బుధవారం గద్వాల మండలం పూడూరు గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఎన్యుమరేషన్ పత్రాల స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని పత్రాలను స్వీకరించారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. నిర్ణీత గడువులోపు సవరణ ప్రక్రియ పూర్తి చేయాలని బిఎల్ఓ లను ఆదేశించారు. ఆయన వెంట సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరు నమోదు నమోదు చేయించుకోవాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్


హౌసింగ్ బోర్డు కాలనీ లో ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

**బుద్వేల్, జూలై 15 (ప్రభాత ఉదయం) :**

ఓటరు జాబితా నమోదు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ లో భాగంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ హౌసింగ్ బోర్డు కాలనీ లో బీ ఎల్ ఓ లతో కల్సి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బీఎల్ఓ తో మాట్లాడుతు ప్రతీ ఓటరకు విధిగా ఎన్యూమరేషన్ పత్రాలు పంపిణీ చేయాలని సూచించారు . క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు అలాగే ప్రతి ఓటరు సర్ పారం నింపి దగ్గరలో ఉన్న బీఎల్ఓ కు అందజేయాలన్నారు . ఇది చాలా అత్యంత ముఖ్యమైన ప్రక్రియ కాబట్టి ప్రతి ఓటరు విధిగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆయనతో పాటు ఉన్నారు.

# ప్రేమ పేరిట వేధింపుల పాపం.. కన్నతండ్రి కసితో చేసిన దారుణం!

**హైదరాబాద్ ఐటీ హబ్‌లో అర్ధరాత్రి రక్తపాతం.. 'రామేశ్వరం కేఫ్' ముందే యువకుడి దారుణ హత్య!**

**కూతుళ్ల రక్షణ కోసం తండ్రే హంతకుడిగా మారాలా? వేధింపుల వివాదం ప్రాణం తీసేవరకు ఎందుకు వచ్చింది?**

**శేరిలింగంపల్లి : జూలై 15, (ప్రభాత ఉదయం)**

నగరంలోని అత్యంత రద్దీగా ఉండే ఐటీ కారిడార్‌లో అర్ధరాత్రి వేళ ఒక్కసారిగా కత్తులు తెగాయి. ప్రేమ పేరిట జరిగిన వేధింపుల వివాదం చివరకు ప్రాణాలు తీసే స్థాయికి చేరింది. ఇద్దరు ఆడపిల్లలను వేధిస్తున్నాడన్న ఆక్రోశంతో ఆ కన్నతండ్రి చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్నాడు. తన బావమరిదితో కలిసి ఓ యువకుడిని నడిరోడ్డుపై కత్తులతో నరికి చంపాడు. గుండెల్ని పిండేసే ఈ ఘోర ఘటన మాధాపూర్ పరిధిలోని అరుణోదయ కాలనీలో గల ప్రముఖ 'రామేశ్వరం కేఫ్' సమీపంలో అర్ధరాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సీనపల్లి భాస్కర్ (30) మాధాపూర్‌లోని ఒక హోటల్‌లో కుక్‌గా పనిచేస్తున్నాడు. వరంగల్‌కే చెందిన ఇద్దరు సోదరీమణులను భాస్కర్ కొంతకాలంగా ప్రేమ పేరిట ఫోన్లలో వేధిస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై గతంలో వరంగల్ మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు కౌన్సెలింగ్‌లు జరిగినా భాస్కర్ ప్రవర్తనలో మార్పు రాలేదు.

**దమ్ముంటే రండి.. అంటూ విసిరిన సవాల్..**

ఆడపిల్లల తండ్రి తమ్మెడబోయిన రాజు గతంలో భాస్కర్‌ను ఫోన్ చేసి మందలించాడు. అయితే భాస్కర్ వెనక్కి తగ్గకపోగా "దమ్ముంటే హైదరాబాద్‌కు రండి ఇక్కడే తేల్చుకుందాం అంటూ సవాల్ విసిరినట్లు సమాచారం. కోపంతో రగిలిపోయిన తండ్రి రాజు తన బావమరిది మారం కుమారస్వామితో కలిసి హైదరాబాద్‌కు చేరుకున్నాడు.


మృతి చెందిన భాస్కర్ ఫైల్ ఫోటో.

మంగళవారం అర్ధరాత్రి 11:45 గంటల సమయంలో రామేశ్వరం కేఫ్ వద్ద భాస్కర్‌ను అడ్డుకున్న నిందితులు ఒక్కసారిగా కర్రలు, కత్తులతో దాడికి తెగబడ్డారు. తలపై, శరీరంపై తీవ్రమైన గాయాలు కావడంతో భాస్కర్ అక్కడికక్కడే రక్తపు మడుగులో ప్రాణాలు విడిచాడు.

**చట్టంపై నమ్మకం లేకపోవడమేనా?**

గతంలో పోలీసుల వద్ద కౌన్సెలింగ్ జరిగినా వేధింపులు ఆగకపోవడం మన వ్యవస్థలోని లోపాలను వేలెత్తి చూపుతోందా? ఒక తండ్రికి తన బిడ్డల రక్షణ కోసం చట్టం అండగా నిలబడుతుందనే నమ్మకం కలగకపోవడమే ఈ రక్తపాతానికి కారణమా?

**క్షణికావేశం ఇచ్చిన శిక్ష ఏమిటి?**

ఆడపిల్లలను వేధింపుల నుండి కాపాడుకోవాలనుకున్న తండ్రి ఆవేశంలో హంతకుడిగా మారి జైలుపాలయ్యాడు. ఇప్పుడు ఆ ఇద్దరు అమ్మాయిలకు రక్షణగా నిలవాల్సిన తండ్రే దూరం కావడం ఏ రకమైన న్యాయం?

**యువత ప్రవర్తన ఎటుపోతోంది?**

ప్రేమ అనేది ఇద్దరి మనసులకు సంబంధించింది. కానీ బలాత్కారంగా వేధించడం, హెచ్చరించినా వినకుండా 'దమ్ముంటే రండి చూసుకుందాం' అంటూ ప్రాణాల మీదకు తెచ్చుకోవడం నేటి యువత బాధ్యతారాహిత్యాన్ని సూచించడం లేదా?

**హత్య అనంతరం పోలీసులకు లొంగిపోయిన నిందితులు**

హత్య జరిగిన వెంటనే నిందితులు రాజు, కుమారస్వామి ఇద్దరూ నేరుగా మాధాపూర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయారు. రాత్రి 11:47 గంటల ప్రాంతంలో డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మాధాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.


మూసి లో దోమల నివారణ కు స్ప్రే చేయడానికి ఉపయోగిస్తున్న డ్రోన్

## క్యూలెక్స్ న్యూసెన్స్ దోమలపై డ్రోన్ యుద్ధం..

**గుర్రపు డెక్క తొలగింపు కోసం ఆధునిక యంత్రాలు.. త్వరలో టెండర్లు..**

**సీనియర్ ఎంటమాలజీ అధికారి గంగప్ప**

**బుద్వేల్,జులై15(ప్రభాత ఉదయం)**

మూసీనదిలో మళ్లీ పెట్రేగిపోతున్న గుర్రపు డెక్క, రక్తాన్ని పీల్చే క్యూలెక్స్ న్యూసెన్స్ దోమలను నివారించడానికి జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ జోన్ అధికారులు డ్రోన్ యుద్ధం ప్రకటించారు. బుధవారం ఉదయం సీనియర్ ఎంటమాలజీ అధికారి గంగప్ప ఆధ్వర్యంలో డ్రోన్ ఆపరేషన్ జరిగింది. డ్రోన్ ద్వారా అత్తాపూర్ నుంచి బాపు ఘాటు వరకు ఉన్న మూసీ నది తీర ప్రాంతంలో మస్కిటో లార్వి సైడ్ ఆయిల్ ను స్ప్రే చేశారు. గుర్రపు డెక్కన్ పూర్తిగా తొలగించి క్యూలెక్స్ దోమలను నివారించడానికి అవసరమైన ఆధునిక యంత్ర సామాగ్రిని సమకూర్చుకుంటున్నట్లు సీనియర్ ఎంటమాలజిస్ట్ గంగప్ప వెల్లడించారు. ఫ్లోటేడ్ ట్రాష్ కలెక్టర్, హిటాచి యంత్రాలను కొనుగోలు చేయడానికి జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. గుర్రపు డెక్క చాటున పెరిగే టూక్యూలెక్స్ దోమలు రక్తాన్ని పీల్చి న్యూసెన్స్ సృష్టిస్తాయి తప్ప రోగాల వ్యాప్తిని కలుగచేయదని సీనియర్ ఎంటమాలజిస్ట్ గంగప్ప స్పష్టం చేశారు. డ్రోన్ల వినియోగం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణాన్ని కవర్ చేయడమే కాకుండా,మనుషులు చేరుకోలేని ప్రాంతాల్లో కూడా దోమల ఉత్పత్తిని అరికట్టడం సాధ్యమవుతుందని వివరించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మ్యాడమ్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

## నీలం మధు ముదిరాజ్... లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత




**పటాన్ చెరు, జూలై 15 (ప్రభాత ఉదయం):**

ఆపత్కాలంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక సంజీవనిలా మారిందని, నిరుపేదల ఆరోగ్య భద్రతకు ఈ నిధి ఎంతో భరోసానిస్తోందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం ఆయన అమీన్ పూర్ డివిజన్ అనసుజ అరవై వేలు,గుమ్మడిదల సీహెచ్ శ్రీనివాస్ కు నలబై ఏడు వేల ఐదు వందల రూపాయలు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ సంగన్నగారి మహేష్ కు అరవై వేలు చొప్పున లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎన్ ఎం ఆర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, ఆర్థిక స్థోమత లేక కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందని కొనియాడారు. సమయానికి వైద్యం అందక, అప్పుల పాలవుతున్న ఎన్నో కుటుంబాలను ప్రభుత్వం ఈ నిధి ద్వారా ఆదుకుంటోందని, నిరుపేదలు అనారోగ్యం బారిన పడినప్పుడు అధైర్యపడకుండా ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనేదే తమ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న బాధితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా నిధులు మంజూరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# శెట్టి ఆత్మకూర్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

## నలుగురు నిందితులు, ఒక బాల నేరస్థుడి అరెస్ట్

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 15(ప్రభాత ఉదయం)**




పాత కక్షలను మనసులో పెట్టుకొని ఈనెల 10న గద్వాల మండలంబశెట్టి ఆత్మకూర్ గ్రామ శివారులోని పొలాల్లో ఓ వ్యక్తిని కర్రలతో కొట్టి దారుణంగా హత్య చేసిన కేసులో నలుగురు నిందితులను మరియు ఒక బాల నేరస్థుడిని బుధవారం గద్వాల పట్టణంలో ఉన్న కోటలో గద్వాల్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన మోటార్ సైకిళ్ల మరియు మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నట్లు గద్వాల డీఎస్పీ వై.మొగులయ్య తెలిపారు. బుధవారం గద్వాల సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గద్వాల డీఎస్పీ వివరాలు వెల్లడించారు. గద్వాల మండలంశెట్టి ఆత్మకూర్ గ్రామానికి చెందిన గుంటిపల్లి రాజు(42) అనే వ్యక్తి ఈనెల 10న గ్రామానికి చెందిన కృష్ణయ్య గౌడ్ పొలం వద్ద బోరు వేస్తుండగా చూడటానికి వెళ్ళాడు. ఆ సమయంలో పాత కక్షలను మనసులో ఉంచుకున్న ప్రత్యర్థులు కర్రలతో అతనిపై విచక్షణారహితంగా దాడి చేశారు. రక్తగాయాలైన రాజును గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి సోదరుడు గుంటిపల్లి రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గద్వాల్ రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గద్వాల. దర్యాప్తులో భాగంగామృతుడు గుంటిపల్లి రాజుకు, అదే గ్రామానికి చెందిన ఆంజనేయులు భార్య సైదమ్మతో గతంలో అక్రమ సంబంధం ఉండేది అని, 2017లో ఈ విషయమై జరిగిన గొడవలో గుంటిపల్లి రాజు గొడ్డలి, ఇటుకలతో దాడి చేయడంతో ఆంజనేయులు మృతి చెందినట్లు తెలిసింది. ఆ కేసులో రాజుకు కోర్టు 10 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. శిక్ష పడినప్పటికీ రాజు హైకోర్టును ఆశ్రయించి బెయిల్ పై విడుదలై బయట తిరుగుతున్నాడు. తండ్రిని చంపిన రాజుపై కక్ష పెంచుకున్న ఆంజనేయులు కుమారులు (బాల నేరస్థుడు) మరియు వారి బంధువులు కలిసి ఈనెల 10న ఒంటరిగా దొరికిన రాజును కర్రలతో కొట్టి హతమార్చారు. ఈ హత్య కేసులో దొబ్బలి లోకేష్ , దొబ్బలి విజయ్ కుమార్, గోవర్ధన్, దొబ్బలి శ్రీరాములు,బాల నేరస్థుడు (జజూ) పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రెండు బైకులు,ఒక ఫోన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో గద్వాల సీఐ టంగుటూరి శ్రీను, గద్వాల్ రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకోట మున్సిపాలిటీలో బాలికల పాఠశాలను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి





## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సమగ్ర అభివృద్ధి చేస్తాం: సీఎం రేవంత్ రెడ్డి

## నియోజకవర్గ పలు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ విజ్ఞప్తి

**కొత్తకోట, జూలై 15 (ప్రభాత ఉదయం)**





లికొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో బాలికల పాఠశాలను స్థానిక దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మంత్రులు, జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ...మా ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం, పేదల తిరుపతి శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానానికి ఘాట్ రోడ్ తో కూడిన ఎలివేటెడ్ కారిడార్ కు 110 కోట్లు.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్, చిన్న చింతకుంట మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ మంజూరు చేయడంతో పాటు మా ప్రాంతానికి బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ రావడానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు. తెలియజేశారు.కొత్తకోట పట్టణంలో డిగ్రీ కాలేజ్, ఉర్దూ మీడియం జూనియర్ కాలేజ్, దేవరకద్ర, కొత్తకోటలో సబ్ రిజిస్టర్ ఆఫీస్ లు, మూసాపేట, అడ్డాకులలో రెసిడెన్షియల్ హాస్టల్ లు మంజూరు చేయాలి.కొత్తకోట పట్టణంలోని 30 పడకల హాస్పిటల్ ను 50 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయాలి.కొత్తకోటలో ఎస్సీ, బీసీ హాస్టల్ లను, కొత్తకోట, దేవరకద్రలో ఫైర్ స్టేషన్స్ మంజూరు చేయాలి.కొత్తకోట మున్సిపాలిటీ భవనం కోసం అదనంగా ఐదు కోట్ల నిధులు మంజూరు చేయాలి,కొత్తకోటలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణం కోసం 20 కోట్ల నిధులు మంజూరు చేయాలి.నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం 100 కోట్లు నిధులు మంజూరు చేయాలి.శంకర్ సముద్రం ఆర్ అండ్ ఆర్ సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ని కోరారు.అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు ఈ నెలాఖరుకు పాలమూరు - రంగారెడ్డి మొదటి పంపు ట్రయల్ రన్ చేస్తామని చెప్పి, మొదటి పంపు ట్రయల్ రన్ పూర్తిచేసిన ఘనత ముఖ్యమంత్రి గారికి దక్కుతుందని ప్రశంసించారు.తదనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో విద్యావ్యవస్థ ఏ స్థాయిలో పతనమైందో చెప్పేందుకు కొత్తకోట బాలికల పాఠశాలనే ఉదాహరణ అని పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో విద్యా ర్యాంకింగ్ లలో దేశంలో చిట్టచివరన ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యావ్యవస్థల్లో తెచ్చిన సమూల మార్పుల కారణంగా విద్యా ర్యాంకింగ్ లలో తెలంగాణ రాష్ట్రం 18వ స్థానానికి చేరిందని తెలిపారు.విద్యా ర్యాంకింగ్ లలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థాయిలో తీర్చిదిద్దుతామని తెలియజేశారు.ముఖ్యంగా పాలమూరు జిల్లా పై, ఈ ప్రాంతం (కొత్తకోట) పై తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, ఈ ప్రాంత అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని తెలియజేశారు.

# జూలై 18న ఛలో యువ సంగ్రామ సదస్సు

పటాన్చెరు నియోజకవర్గం నుండి 5 వేల మంది హాజరు

మోసాలకు చిరునామా కాంగ్రెస్

నిరుద్యోగ డిక్లరేషన్ అమలులో ఘోర వైఫల్యం

నిరుద్యోగులు నమ్మించి గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం..

ఎస్ ఐ ఆర్ అంశంలో అప్రమత్తంగా ఉండండి

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, జూలై 15(ప్రభాత ఉదయం):**



ఎన్నికల ముందు యువజన ప్రకటనలో (నిరుద్యోగ డిక్లరేషన్) నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 18న హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సుకు పటాన్చెరు నియోజకవర్గం నుండి 5 వేల మంది యువత హాజరుకానునట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదస్సు వివరాలను ఆయన వెల్లడించారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో సరూర్ నగర్ స్టేడియం వేదికగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తామంటూ నిరుద్యోగ డిక్లరేషన్ ప్రకటించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా నేటికి యువజన సంక్షేమంపై ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి, ఉద్యోగ ప్రకటనలు జారీ చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని ఆయన ఆరోపించారు. నిరుద్యోగ యువతను, రైతులను, మహిళలను కాంగ్రెస్ మోసం చేసిందని పేర్కొంటూ, ఈ యువజన సమావేశం ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచుతుందని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, నియామకాలలో జాప్యం చేయడం ద్వారా ప్రభుత్వం విద్యార్థులను, నిరుద్యోగ యువతను నమ్మించి గొంతు కోసిందని విమర్శించారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని మున్సిపాలిటీలు, డివిజన్లు, గ్రామాల నుండి ఐదు వేల మంది యువత సదస్సుకు హాజరు కాబోతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

**ఎస్ఐఆర్ పై అప్రమత్తంగా ఉండండి... ప్రజలకు మరింతగా అవగాహన కల్పించండి.**

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) అంశంలో ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఇప్పటి వరకు దరఖాస్తులు నింపని అర్హులైన ప్రతి ఓటర్ని కలిసి దరఖాస్తులు నింపేలా చైతన్యం తీసుకుని రావాలని కోరారు. ఎస్ ఐ ఆర్ అంశంలో పటాన్ చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు అభివృద్ధికి ఓటు హక్కు అత్యంత కీలకమని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# పురాతన వెండి నాణాలు, బంగారు ముక్క స్వాధీనం

## కేసు నమోదు చేసిన పోలీసులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 15(ప్రభాత ఉదయం)**

గట్టు మండల కేంద్రంలో ఒక ఇల్లు రిపేర్ చేస్తుండగా బయటపడిన పురాతన వెండి నాణాలను , ఒక బంగారు ముక్కను పోలీసులు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు గద్వాల డీఎస్పీ వై. మొగులయ్య తెలిపారు. బుధవారం గద్వాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు.

**ఘటన వివరాలు:**

ఈ నెల 5 , 6వ తేదీన గట్టు గ్రామానికి చెందిన శామ్సుందర్ (జోషి) అనే పురోహితుడి ఇంట్లో తూర్పు ముఖంగా ఉన్న ప్రహరీ గోడను వాస్తు రీత్యా రిపేర్ చేస్తుండగా గోడ రిపేర్ పనులను మేస్త్రీకి అప్పగించారు. ఆయన కొంతమంది కూలీలతో కలిసి తవ్వకాలు జరిపించారు. ఈ క్రమంలోనే వారికి కొన్ని పురాతన నాణాలు లభ్యమయ్యాయి.

నిధి దొరికిన విషయాన్ని బయటకు పొక్కనీయకుండా కూలీలు వాటిని పంచుకున్నట్లు సమాచారం రావడంతో అధికారులు రంగంలోకి దిగారు. నిధి దొరికిందన్న సమాచారం/పుకార్ల ఆధారంగా గట్టు తహసీల్దార్ ప్రాథమిక విచారణ జరిపారు. వెండి నాణాలు దొరికిన మాట వాస్తవమేనని తేలింది.

విచారణ అనంతరం మంగళవారం కూలీలను పిలిపించి విచారించగా, వారి వద్ద నుంచి 33 పురాతన వెండి నాణాలను

9.5 గ్రాముల బంగారు ముక్క స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎంఆర్ఓ ఫిర్యాదు మరియు పంచనామా నివేదిక ఆధారంగా గట్టు పోలీస్ స్టేషన్లో ట్రెజరీ ఆక్ట్ (రాజ నిధుల చట్టం) కింద ఎఫ్ఐఆర్ (ఖీ×=) నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న వెండి నాణాలను, బంగారు ముక్కను పోలీస్ స్టేషన్లో భద్రపరిచామని, వాటిని ప్రభుత్వ ఖజానాకు (ుతీఱుంబతీఎ) తరలిస్తున్నట్లు వివరించారు.

"ఈ నిధికి సంబంధించి ఇంకా ఎవరి వద్దనైనా వెండి నాణాలు ఉన్నాయా? లేదా ఎవరికైనా అమ్మారా? అనే కోణంలో లోతైన విచారణ జరుపుతున్నాం అని, ఒకవేళ ఎవరైనా ఈ నాణాలను లేదా బంగారాన్ని కొనుగోలు చేసినట్లు తెలిస్తే, చట్టప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని గద్వాల డీఎస్పీ హెచ్చరించారు.

# బొల్లారం డివిజన్లో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న బీఎల్ఓ ప్రసన్న

**పటాన్ చెరు, జూలై 15(ప్రభాత ఉదయం):**



బొల్లారం డివిజన్ పరిధిలోని పోలింగ్ స్టేషన్ నెం. 76లో బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) సానేముని ప్రసన్న ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తూ సంబంధిత ఫారాలను నింపించి తిరిగి సేకరిస్తున్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తూ, అవసరమైన ఫారాలను పూర్తి చేయించి స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఓటర్లు సరైన వివరాలను అందించి ఎన్నికల ప్రక్రియకు సహకరించాలని బీఎల్ఓ ప్రసన్న కోరారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా రూపొందించడమే లక్ష్యమని ఆమె తెలిపారు.



# పారిశుద్ధ్యంపై సెలూన్ యజమానులకు సూచనలు

**పటాన్ చెరు, జూలై 15 (ప్రభాత ఉదయం):**

అమీన్పూర్ సర్కిల్ బొల్లారం డివిజన్ పరిధిలోడిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో బొల్లారం డివిజన్ పరిధిలోని హెయిర్ సెలూన్ షాపుల యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ పాల్గొని దుకాణాల యజమానులకు పారిశుద్ధ్యంపై పలు కీలక సూచనలు చేశారు. హెయిర్ సెలూన్ షాపుల నుంచి వచ్చే చెత్తను, వ్యర్థాలను చెరువు కట్టల పైన గానీ, ఇతర ఖాళీ ప్రదేశాల్లో గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ వేయరాదని సూచించారు. ప్రతి దుకాణదారుడు తమ చెత్తను మున్సిపాలిటీ ద్వారా ప్రత్యేకంగా కేటాయించిన చెత్త సేకరించే చెత్త వాహనం లో మాత్రమే వేయాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రతను కాపాడటంలో మున్సిపల్ అధికారులకు సెలూన్ యజమానులు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ/హెయిర్ సెలూన్స్ సంఘం అధ్యక్షుడు శైలేందర్, వెంకట్, పలువురు హెయిర్ సెలూన్ దుకాణాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి నాయకులు ముద్రగడ పద్మనాభం మృతికి సంతాపం

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు డప్పు రాజు

**పటాన్ చెరు, జూలై 15 (ప్రభాత ఉదయం):**

కాపు ఉద్యమ నేత బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి ,మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి నాయకులు ముద్రగడ పద్మనాభం గ మృతి పట్ల వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు డప్పు రాజు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు ఉద్యమనేతగా ఎన్నో కార్యక్రమాలు చేసి ప్రజా నాయకుడిగా పేరుపొందారని, ఆయన నిస్వార్థంగా తమ జాతి అభివృద్ధి కోసం చివరి శ్వాస వరకు కృషి చేసారని గుర్తు చేసుకున్నారు. ఆయన తుది శ్వాస విడవడం చాలా బాధాకరం అని డప్పు రాజు ఆయన మరణం పట్ల తీవ్ర సంతపాన్ని వ్యక్తం చేశారు.